Postal Regd.No. VSP-142/2009-2011


★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 7 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 నవంబర్ 16-30 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

(గత సంచిక తరువాయి)




(గతసంచిక తరువాయి)

★ అన్యాయపు తీర్పు నొందినవాడై అతడు కొనిపోబడెను. అతడు నా జనుల యతిక్రమమును బట్టి మొత్తబడెను గదా. సజీవుల భూమిలోనుండి అతడు కొట్టివేయబడెను. అయినను అతని తరమువారిలో ఈ సంగతి ఆలోచించిన వారెవరు?

ప్రియమైన వారలారా! పై లేఖనం ఆసాంతం చదివారుగా! ఒక వ్యక్తిని గూర్చి అతడు పుట్టకపూర్వమే వ్రాయబడుట, పుట్టిన తర్వాత అతని జీవితంలో అవి నెరవేరుటన్నది కేవలం భూమిపై జీవించిన వారిలో ఒక యేసుక్రీస్తు వారి విషయంలోనే చూడగలం. ఇది మానవ చరిత్రలో ఓ అపూర్వ సంఘటన. పరిశీలిస్తూ పరిశోధిస్తున్న వారికెంతో ఆశ్చర్యం కల్గిస్తుందనుటలో అతిశయోక్తి ఏ మాత్రము లేదు. పైన లేఖనంలో చివర్లో వ్రాయబడినట్లు ఆలోచించువారు ఆ తరంలో ఎవరున్నారో లేదో తెలియదుగాని నేటి తరంలోనైనా యేసు చరిత్ర చదివి ఆలోచించువారు ఎందరుంటారు? అందరూ ఉండాలన్నదే మా ఆకాంక్ష. ఎందరివో చరిత్రలు వ్రాయబడ్డాయి. మరెందరివో రాస్తూనే ఉంటారు. వాటిలో ఎన్నో చదువుతూనే ఉంటున్నారు. ఆ విధంగానైనా మీరొక సారి యేసుని గూర్చి చదివి ఆలోచించాలని వేడుతున్నాం. ఆయనను గూర్చి వ్రాయబడినవి ఇలా ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని చదవాలని కోరుతున్నాను.

★ నిశ్చయము అతడు అన్యాయమేమియు చేయలేదు. అతని నోట ఏ కపటమును లేదు. అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను.... అతడు తన్నుతానే అపరాధ పరిహారార్థబలి చేయగా అతనికి సంతానము కలుగును.... యెహోవా (తండ్రియైన దేవుని) ఉద్దేశము అతనివలన సఫలమగును. అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి నొందును. నీతిమంతుడైన నా సేవకుడు (దేవుని సేవకుడైన యేసు) జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానముచేత అనేకులను నిర్దోషులుగా చేయును. ఏలయనగా మరణము నొందినట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను.... అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసినవారిని 2లో

అధికారములు దేవునివలననే నియమింపబడియున్నవి

## 'కెప్టెన్' కిరణ్‌కుమార్‌రెడ్డితో అధిష్టానం 'ఆట' షురూ!



రాష్ట్రానికి 16వ ముఖ్యమంత్రి అధిష్టానం స్పీకర్ కె. కిరణ్‌కుమార్‌రెడ్డిని నియమించింది. ఈయన లోగడ క్రికెట్ 'కెప్టెన్' కూడాను. ప్రస్తుత విపత్కర పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర రాజకీయాలను ఓ గాడిన పడ్తాయనే విశ్లేషకుల అభిప్రాయం. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ముఖ్యమంత్రి పర్యవేక్షణ, పర్యటనలే అందుకు ప్రభలసాక్ష్యంగా కన్పిస్తున్నాయి. సలహాదారుల రాజీనామాలను కోరడంతోనే తన అధిపత్యానికి కిరణ్‌కుమార్‌రెడ్డి తెరతీసినట్లైంది. రాబోయే రోజుల్లో ఆంధ్రా-తెలంగాణ సమస్యలు రాష్ట్రానికి మరో కొత్త తలనెప్పులు తెస్తాయనే అనేకుల వాదన. అన్నిటినీ ఎదుర్కోగల నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిలో ఉన్నాయని, అందులో ఎటువంటి సందేహం ఎవరికీ ఉండక్కర్లేదని ఆయనను సమీపంగా ఎరిగిన వారు ఢంకా భజాయిస్తున్నారు. 4లో ➤

## జగన్ రాజీనామా

● అదే బాటన తల్లి విజయమ్మ ● విభేదించిన బాబాయి




14 నెలల తర్వాత వైయస్ జగన్ తన తల్లితో సహా కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీద్వారా సంక్రమించిన అధికారాలకు రాజీనామా చేసారు. అటు అధిష్టానానికి ఇటు కుటుంబానికి న్యాయం చేయలేకున్నానని, అందువల్ల రాజకీయలనుంచే తప్పుకోవాలనుకుంటున్నానని వివేకానంద రెడ్డి అన్నారు.

## అత్యంత శక్తివంతమైన మహిళల్లో ఒకరిగా ఇందిరాగాంధీ



20వ శాతాబ్దపు అత్యంత శక్తివంతమైన మహిళల్లో ఒకరిగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎంపికయ్యారు. మహిళాభ్యుదయానికి విశేషంగా కృషిచేసిన 25 మంది మహిళలను టైమ్స్ మ్యాగజీన్ ఎంపికచేసింది. అందులో మొదటి స్థానంలో న్యాయవాది జేన్ ఆడమ్స్ నిలిచారు. 9వ స్థానాన్ని ఇందిరాగాంధీ సంపాదించుకోగా, 22వ స్థానం మదర్‌థెరిసా దక్కించుకున్నారు.

## అధ్యాత్మికతను యువతలో కలిగించాలి : కలామ్



భారతదేశ శాస్త్రసాంకేతిక అధ్యాత్మిక సంస్కృతి అంశంపై రంగారెడ్డి జిల్లాలో జరిగిన సదస్సులో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక రంగానికి ఆధ్యాత్మికత తోడైతే మరింత అభివృద్ధి సాధించగలమన్నారు. స్నేహభావంతో అధ్యాత్మికతను యువతలో కలిగిస్తే పాకిస్తాన్‌తో భారతదేశం కలిపి పనిచేసే పరిస్థితి వస్తుందని అబ్దుల్‌కలాం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 44 దేశాలకు చెందిన 130 మంది ప్రతినిధులు హాజరయ్యారు.










★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




(మొదటిపేజీ తరువాయి)

**గూర్చి విజ్ఞపనము చేసెను.**

యేసుక్రీస్తుని గూర్చి, ఆయన మానవులయెడల చేసిన బలినిగూర్చి వ్రాసినవి ఎంతో ఆశ్చర్యంగాను ఆలోచించే విధంగాను కన్పడతాయి. పై లేఖనభాగంలో మరణము పొందునట్లు తన ప్రాణము ధారపోసెను అని వ్రాయబడింది. బైబిల్లో 'రక్తము దేహమునకు ప్రాణము' అని చెప్పబడింది. అందునుబట్టి యేసు తన ప్రాణం పెట్టారంటే తన రక్తం చిందించారని లేఖనాల్లోగల మర్మాన్ని ఎరగాలి. ఆయన 'గొర్రెపిల్ల' అని వర్ణింపబడుటను బట్టి బైబిల్లో అనేకులను గూర్చి కూడా గొర్రెలనే వ్రాయబడింది. మనతో సమానుడై మన కష్టసుఖాలనెరిగి, గొర్రెలమని వర్ణించబడిన మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయుటకు 'దేవుని గొర్రెపిల్ల'గా వచ్చిన యేసుక్రీస్తు చరిత్ర అత్యంత ప్రాముఖ్యమైనది. కాబట్టే చరిత్రనే (కాలాన్నే) తన పేరున క్రీస్తుపూర్వం, క్రీస్తుశకంగా విభజించుకున్నట్లు చూస్తున్నాం. అట్టి ధన్యత ఎందరికొస్తుంది. ఆలోచించండి! ఎవ్వరికీ రాదు!! శకపురుషునిగా ఒక్కర్నే కొలమానంగా తీసుకోగలం. అనేకుల్ని తీసుకొనుట అసాధ్యం?! ఎమంటారు.

★ **రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును.**

బైబిలునందుగల పై లేఖనాన్ని యేసు తన శరీరమందు శిలువపై నెరవేర్చి సకలమానవులకొరకు ప్రాయశ్చిత్తం చేసారు. ఉచితంగా అనుగ్రహింపబడిన రక్షణను పొందకపోవుట న్యాయం కాదు.


★ **ఆయనే (యేసుక్రీస్తు) మన పాపములకు శాంతికరమైయున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు**

★ **యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమునుబట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము.**

అందరూ రక్షణ పొందాలనుట 'దేవునికిష్టం'.

## 'యేసుక్రీస్తు ఫోటో'

### ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా?



వాక్యము దేవుడు అని ఘంటాపథంగా చెబుతున్న 'క్రైస్తవనాడు' పేపర్లో యేసుక్రీస్తు ఫోటో ఎందుకు వేస్తున్నారు? ఈ ప్రశ్న ఎస్ఎమ్మెస్‌గానూ మాకొచ్చింది. ఇదే అనుమానం ఏనాటినుంచో అనేక క్రైస్తవుల్లోనూ నానుతుంది. అది కూడా మా దృష్టికి ఎప్పుడో వచ్చింది. తగిన సమయమందు వివరించాలని మేం భావించాం. ఆ సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో ఉన్న సందేహాలను పటాపంచలు గావిస్తూ వైకెయార్ వివరణ లేఖనానుసారంగా.... త్వరలో!



- **సంఘాల్లో స్త్రీలు మౌనంగా ఉండాల్సిందేనా?**
- **వాయిద్యాలు వాయించరాదా?**
- **క్రీస్తు సంఘం తప్ప అన్ని సంఘాలు నరకానికి పోవాల్సిందేనా?**
- **పాస్టర్లు ప్రార్థిస్తేనే రోగాలు నయం అవుతాయా?**
- **లైవ్ ప్రోగ్రాంల ద్వారా విశ్వాసులకు ఒరిగేదేంటి?**
- **తదితర అనేక ప్రశ్నలపై లేఖనానుసార జవాబులు త్వరలో..**

**చదవండి! లేఖనాల్లో బలపడండి!! అందరికీ తెలియజేయండి !!!**

" <u>లోకోక్తి</u> : చేసే ప్రతి పనిలో ఆనందం ఉండకపోవచ్చు కానీ ఏ పనీ చెయ్యకుండా మాత్రం ఆనందాన్ని పొందలేం. "



క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి:5 సంచిక:7 16-31 నవంబర్, 2010

★ ★ ★

# ఐశ్వర్యము

ఐశ్వర్యము! దీనికనేక విధాలుగా తమ వాఖ్యానాన్ని వినిపిస్తుంటారు. ఆయా వ్యక్తుల అప్పటి స్థితిగతులను బట్టి ఆయా విషయాలుంటాయి. లోకంలో మనిషి సుఖంగా జీవించుటకు అవసరమయ్యేవన్నీ కూడా ఐశ్వరానికి చిహ్నాలుగా కన్పడుతుంటాయి. ధనం లేనివారికి ధనము, ఆరోగ్యం సరిగాలేనివారికి ఆరోగ్యము ఇలా అప్పటి అవసరాలను బట్టి ఐశ్వర్యానికి నిర్వచణాలు మారుట సహజం. మనిషి జీవించేందుకు అవసరమయ్యే ప్రతీదీ పుష్కలంగా కలిగుండుటే ఐశ్వర్యమని భావించువారూ లేకపోలేదు. ఐశ్వర్యాన్ని గూర్చి బైబిలేమంటుంది? తద్వారా మన బ్రతుకులెలా తీర్చిదిద్దుకోవాలో ఎరిగితే "ఐశ్వర్యానికి" ప్రతిరూపం మనమే కాగలం.

**★ యెహోవా 'భయము' వారికి ఐశ్వర్యము.**

దేవునియెడల 'భయము' కలిగుండుటే మనందరికి ఐశ్వర్యము. నేడు ఎందరో దేవునియెడల భయము లేకే నశించిపోతున్నారు. ఒకనాడు ఏమీ లేనివారమని దిక్కుమాలిన సాక్ష్యాలు చెప్పేవారెందరో విదేశీ స్వదేశీ 'దాతల' యొద్ద దండుకొంటున్నారు. తమను తావే ఐశ్వర్యవంతులుగా భావించుకొంటున్నారు. తమ యొద్దకు ఇతరుల సొమ్మెందుకొచ్చిందో గ్రహింపని అజ్ఞానులుగా మారపోతున్నారు. ఆ సొమ్ముతో విలాసాలు వెలగబెడ్తున్నారు. బిల్డింగుల పై బిల్డింగులు, కార్ల పై కార్లు, స్థలాల వెంట స్థలాలు కొంటూ తామేదో ఈ లోకంలో శాశ్వతంగా ఉండిపోతామన్నట్లు భావిస్తూ, భ్రమిస్తూ 'పోతున్నారు.' అదే ఒరవడి వారి బిడ్డలూ అనుసరిస్తూ 'పోతున్నారు'. మరి కొందరు బిడ్డలకైతే బైబిల్లో విషయ పరిజ్ఞానం ఏకోశానా ఉండదు. వారి హృదయాల్లో నిండా లోకైశ్వర్యమే! ఇది బైబిలు చదివి గ్రహించి దేవుని పరిచర్యచేయు వారికెంత మాత్రమూ తగదు. దేవుని భయము లేక అట్టి వారి కుటుంబాలనేకం దైవోగ్రతకు నిలయాలై ఐశ్వర్యానికి బదులు శాపాన్ని కూడగట్టుకొంటున్నాయి. తద్వారా తమ కుటుంబసాక్ష్యం పోగొట్టుకొంటున్నారు. క్రీస్తు వెలుగును తమ ద్వారా లోకానికి ప్రకాశింపలేకున్నారు. మీరట్టి కోవలో ఉన్నారెమో సరిచూచుకోండి, ఉంటే సరిచేసుకోండి!

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 79

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.



- వై.ఎల్. రవిరాజు

దేవునిలో, లోకంలో మనిషి ఆలోచనాధోరణిలను గూర్చి, వాటిలోని వ్యత్యాసాలను గూర్చి చదివారు. ఆలోచనలో వ్యత్యాసాలు ఉన్నట్లే బుద్ధిలో కూడా వ్యత్యాసాలు ఉంటాయన్నది బైబిలు సాక్ష్యం. దాన్ని గూర్చి కూడా తెలుసుకుందాం.

**★ తల్లికడుపున పుట్టినది మొదలుకొని భక్తిహీనులు విపరీతబుద్ధి కలిగియుందురు.**

భక్తిహీనులంటే భక్తిలేనివారు అని అర్ధమౌతుంది. నేటి కాలంలో రక్తహీనత అనే రోగంలాగే దేవునిలో భక్తిహీనత అనే రోగం కూడా ఉందని గ్రహించగలం. రక్తహీనత అంటే శరీరంలో రక్తం ఉంటుంది గాని ఆ శరీరానికి కావల్సినంత ఉండదు. అలాగే భక్తిహీనత అంటే దేవునిలో భక్తి ఉంటుంది గాని అది దేవునిలో ఎదుగుటకు సరిపడనంత ఉండదు.

**★ భక్తిహీనుడు తన భక్తి హీనత చేతనే పడిపోవును.**

చూచారా! వారికి దేవునిలో తగినంత భక్తి లేకపోవుటచేతనే పడిపోవుదురని పై లేఖనం చెబుతుంది. అలాగే వీరి ఆలోచనలు కూడా దేవునిలో హీనంగానే ఉంటాయి. దేవునిలోనే ఉంటారు. దేవుని సేవే చేస్తామంటుంటారు. ఆయనే మాకు దైవం అని కూడా అంటారు. గాని వారు చేసే కార్యాలు మాత్రం దేవునికి వ్యతిరేకంగానే ఉంటాయి. ఇది బైబిలు చెబుతున్న భాష్యం. వీరి ఆలోచనాహీనత ఎలా ఉంటుందో కూడా ఓసారి చూద్దాం...

**★ భక్తిహీనులు తమ వలలలో చిక్కుకొందురుగాక.**

భక్తిహీనులు వేసుకున్న వలలను వారికై వారు ఏర్పాటు చేసుకున్నారని వారికి తెలియదు. కడకు వారే వారి వలలో చిక్కుకుంటారని బైబిలు చెబుతుంది. భక్తిహీనులు దేవునికోసం బ్రతికేవారు ఎక్కడుంటారో అక్కడ తప్పక ఉంటారు. యేసుక్రీస్తు జీవించిన కాలంలోనూ ధర్మశాస్త్రాలను చదివిన పండితులు మరియు దేవుని ఎరిగినవారు కూడా ఆయనను వ్యతిరేకించారు. యేసుక్రీస్తు ప్రకటిస్తున్నది దేవున్నే, వారు నమ్మేది ఆ దేవున్నే. మరి యేసుక్రీస్తును అప్పటి ఆ తరమువారనేకులు ఎందుకు వ్యతిరేకించినట్లు? వారు భక్తిహీనులు కాబట్టి! వారి భక్తిహీనత వల్లే భక్తిపరుడైన యేసుక్రీస్తును వ్యతిరేకించారు. అప్పటివలే ఇప్పుడూ, ఎప్పుడూ భక్తిపరులైనవారు ఎక్కడున్ననూ అక్కడ భక్తిహీనులు ఉంటారు. వ్యతిరేకించేవారు ఉంటేనే గదా అసలు సత్యమేంటో తెలిసేది. సత్యం తెలియబడిన చోట దేవుడు ఘనపర్చబడతారన్నది నిర్వివాదంశం. ఎందుకంటే అపొస్తలుల కాలంలో భక్తి పరుడైన స్తెఫెను ఒక్కడే అనేకులను ఎదిరించి, ఓడించి, గెలిచాడు.

**★ మాటలాడుటయందు అతడు అగపరచిన జ్ఞానమును అతనిని ప్రేరేపించిన ఆత్మను వారెదింపలేకపోయిరి.**

చూచారు గదా! స్తెఫెను కనపర్చిన జ్ఞానాన్ని వారు ఎదిరింపలేకపోయారు. వారు దేవుని ఆత్మను కలిగియున్న స్తెఫెనుతో వాదించలేకపోయారు. చివరకు ఆతని శరీరాన్ని శిక్షించడానికి పూనుకున్నారు. కడకు చంపేసారు. చనిపోవుట ఈ లోకంలో ముగింపైతే అదే దేవుని చెంత ఆరంభం! ఆయన చనిపోయినందుకు బాధపడలేదు గాని దేవునికోసం పోరాడినందుకు సంతోషించారు. ఇది భక్తిపరుడైన స్తెఫెను బుద్ధి. ఇలా అనేకులు వారి బుద్ధి, ఆలోచనలు, జ్ఞానాన్ని దేవునికై వాడారు. చిరస్థాయిగా నిలిచారు. ఇప్పుడుకూడా మనం యేసుక్రీస్తు,స్తెఫెను ఇలా భక్తిపరులైన వారి పేర్లను మాత్రమే పలుతున్నాం గాని భక్తిహీనులైన వారి పేర్లను పలుకట్లేదు. చూచారా భక్తిపరునిగా బ్రతికితే ఎంతమేలో! ఓ సారి ఆలోచించండి. భక్తిని దాని శక్తిని ఆస్వాదించండి..ఆచరించండి.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.


**★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును**

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్, డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

టిప్స్ : ❊ గుడ్డు ఉడికించేటప్పుడు గుండ్రంగా ఉన్న వైపు పిన్నుతో సన్నని రంధ్రం చేస్తే ఉడికేటప్పుడు పెంకు పగిలి పోదు.

❊ ఆకు కూరలు నిల్వ ఉండాలంటే న్యూస్ పేపర్‌లో చుట్టి రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి.



తేది 19-11-2010 న

ప్రభువునందు నిద్రించిన

## కుమార్

(ఓ.ఎస్. ఇండియన్ రైల్వేస్)

చిరకాల మిత్రుడు కుమార్‌ను ఈ యాత్రానంతరం 'అక్కడ' చూడగలనన్న నమ్మకంతో... - వై. కనకరాజు (ఎడిటర్)

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C
Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

సం॥ చందా రూ. 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్. సంప్రదించండి : 9490266640, 9346960601.

## పక్షపత్రికంటే... 15 రోజులకోసారి అలా నెలకు రెండుసార్లు వచ్చేది

### అది చేతల్లో చూపింది 'క్రైస్తవనాడు' పేపరు!

❏ ప్రతీ పేపరు 8 పేజీలతో ❏ ప్రత్యేక సంచికలు 12/16/20 పేజీలతో ❏ ఇది 'క్రైస్తవనాడు' కే చెల్లిందన్నది పాఠకుల అభిప్రాయం

ఎవర్నో ఒకర్ని పొగడుతూ పత్రికను ముప్పావు నింపే స్థితి 'క్రైస్తవనాడు'కు లేదు... రాదు! యేసుని.. ఆయన తెలిపిన జ్ఞానాన్ని ఎక్కువ శాతం వివరిస్తుంది 'క్రైస్తవనాడు'. దేవునిగూర్చి అనేక మర్మగర్భ సంగతులే కాక క్రైస్తవేతరులను నొప్పించక, ఆలోచింపజేసే రచనలతో.. సువార్త ఎలా చేయాలో తెలిపే ప్రేమతో కూడిన రాతలకు సాక్షి 'క్రైస్తవనాడు'. ఆయా రచనల్లో అధికశాతం యాజమాన్యకుటుంబానివే! ఆ విధాన రాష్ట్రంలో తొలి పేపరు క్రైస్తవనాడు అయిందనుట అతిశయోక్తి ఎంతమాత్రమూ కాదు! దేవుని జ్ఞానాన్ని ఆలవోకగా పాఠకులకు వివరిస్తున్న క్రైసప్తవనాడు కొరకు, యాజమాన్యం కొరకు ప్రార్థనాసహకరాలందించుటలో మేమెంతో సంతోషిస్తుంటామన్న మీ మాటలే మాకు మరో బలం. అందుకు 'దేవునికి స్తోత్రము' - ఎడిటర్.

లోకోక్తి : తప్పుచేశారని ప్రతి ఒక్కరినీ ద్వేషిస్తూ పోతే తుదకు ప్రేమించడానికి ఎవరూ మిగలరు.

# క్రైస్తవనాడు వివరణ... గజపతినగరం పాస్టర్ ఎల్. మధుసూదన్ పై వచ్చిన వార్తల్లో నిజాలేంటి? అసలేం జరిగింది?!



ఈ మధ్యనే ఓ ఆర్ఎన్ఐ రిజష్టర్డ్ కాని ఓ క్రైస్తవ పక్షపత్రికలో గజపతినగరానికి సంబంధించిన పాస్టర్ ఎల్ . మధుసూదన్‌పై ఓ వార్త ప్రచురించారు. అందనేక విమర్శలు, నేరపూరిత కథనాలున్నాయి. దానిపై విజయగరం, గజపతినగరాల్లోనే గాక విశాఖలోనూ అనేక ప్రాంతాల్లో కాపర్లు, విశ్వాసుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. దీనిపై 'క్రైస్తవనాడు' వివరణ ఇస్తే బాగుంటుందని అనేకమంది అభిప్రాయబడ్డారు. 'క్రైస్తవనాడు' మొదట్నుంచీ ఏం రాసినా అవి యధార్థాలే రాస్తుందన్న నమ్మకమే దానిక్కారణమనీ చెప్పారు. దేవుని గురించే కాక మినిస్ట్రీలను గురించి, నాయకులను గురించి 'క్రైస్తవనాడు' ఇప్పటికే రాసిన రాతలెన్నో తమకు యథార్థలను బయల్పరచాయన్నది క్రైస్తవనాడు యెడల వారి సాక్ష్యం. ఆ సాక్ష్యాన్ని బట్టి పాస్టర్ ఎల్. మధుసూదన్ పై వచ్చిన విమర్శలే అవనీండి, నేరపూరిత కథనాలే అవనీండి.. వాటిలో నిజానిజాలను 'క్రైస్తవనాడు' వివరించ సంకల్పించింది. చదివి మీ అభిప్రాయాలను మాతో పంచుకోండి! తదుపరి సంచికల్లో వాటినీ ప్రచురిస్తాం. ఆయా వివరణలు అనేకులకు 'మాదిరి' చూపేవిగా, 'మేలు' చేసేవిగా ఉండాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. బైబిల్లో మన యెడల 'దేవుని చిత్తం' అలానే కన్పడుతుంది. ఇక చదవండి...

**1. 6.5 లక్షలకు చర్చి స్థలం విక్రమం. 2. భార్యను వదలి విశ్వాసితో కాపురం.**

ఈ విధమైన హెడ్‌లైన్స్ ఇవిస్తూ లోపల మేటర్‌లో... ఓ దాత పాస్టర్ ఎల్. మధుసూదన్‌కు చర్చికోసం స్థలాన్ని కొని నిర్మించేందుకు సొమ్ము ఇచ్చారు. ఆ సొమ్ముతో స్థలంకొని పాకను వేసి చర్చి నడిపించారు. తర్వాతి దినాల్లో విలాసాలతో కూడిన చెడు ప్రవర్తన వల్ల పాస్టర్ అప్పులపాలైయ్యారు. తన భార్యను వీడి వేరొక గవర్నమెంటు ఉద్యోగినితో దర్జాగా కాపురం చేస్తున్నాడు. ఆ ఉద్యోగిని తన భర్తను వీడింది. ఆ భర్త పిచెక్కి (దేవదాసులా) తిరుగుతున్నాడు. దానిక్కారణం... ఆ ఉద్యోగిని – తన భర్త తనను చంపుతానంటున్నాడని బెదిరిస్తున్నట్లు పోలీసులకు అమ్యామ్యాలు ఇచ్చి అరెస్టుచేయించిందట! ఇలా కొన్ని రాతలు రాస్తూ పాస్టర్ ఎల్. మధుసూదన్‌ను విజయనగరం పాస్టర్ ఫెలోషిప్పుల్లో 'కింగ్' అని పరిచయం చేసారు. ఇంకా రాస్తూ దాతను గూర్చి మొదట్లో ఓ 'దాత'ని రాసారు. చివరకు వెళ్తున్న కొలది ఆ దాత పేరును మరుగున ఉంచక విశాఖలో గల బిషప్ డా. కె. జాన్‌పీటర్ అని రాసారు. ఈయన క్రైస్తవనాడు పాఠకులకు సుపరిచితులే. యు.పి.ఎఫ్.డబ్ల్యూ.ఎ.కు ఫౌండర్, ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

అనేకులు ఆ వార్తపై తమకున్న సందేహాలను వెలిబుచ్చారు. అనవసర వివాదమేమోనని, దానివల్ల దేవుని సేవకు ఆటంకాలొస్తాయన్న అనుమానాన్ని వెలిబుచ్చారు. వాటిలో కొన్ని...

**➤ స్థలం ఎవరి పేరున ఉంది? అక్కడసలు చర్చి నిర్మించారా? ఆరాధనలు జరిగేవా? ➤ దాత ఎంత డబ్బుని ఇచ్చారు? ఎవరి పేరున కొన్నారు? దాతయే కొన్నారా? కొంటే ఎవరి దగ్గర కొన్నారు? దాతకు అంతడబ్బు ఎక్కడిది? ఇస్తే ఎందువల్ల ఇచ్చారు? ➤ భార్యను వీడి విశ్వాసితో కాపురమా? కాపురమంటే కలిసిఉండడమే కదా! వారిద్దరు ఎక్కడ కాపురమున్నారు? ఆ సమయంలో పాస్టర్ భార్య ఎక్కడ ఉంది? వారిద్దరి కాపురాన్ని చూస్తూ ఎలా ఊరుకుంది? ➤ పాస్టర్ ఎల్. మధుసూదన్‌తో కలసి ఉంటూనే.. మధుసూదన్ భార్య తన భర్తతో విభేదాలున్న విశాఖలో గల బిషప్ డా. కె. జాన్‌పీటర్ యు.పి.ఎఫ్.డబ్ల్యూ.ఎ. సహవాసానికి ఎందుకెళ్తుంది? ➤ పోలీసుకేసు నిజమా? పాస్టర్ పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నారా? ➤ ఆయన పేరున ఉన్న స్థలం ఆయన అమ్ముకుంటే తప్పా?**

ఇలా అనేక సందేహాలు, ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. ప్రతి దానికీ వివరణ సంపూర్తిగా ఇవ్వాలనుకుంటున్నాం... ఇచ్చేందుకు ఆయా వ్యక్తుల్ని, సంబంధిత అధికారుల్ని 'క్రైస్తవనాడు' కలుస్తుంది. నిజాలను వెలువరిస్తుంది. దేవుని మహిమ పరుస్తుంది.

**<u>లోకోక్తి</u>: బంగారాన్నిగాని, గంధాన్నిగాని ఏం చేసినా వాటి గుణం మారదు అదే విధంగా ఉత్తముడికి ఎన్ని కష్టాలు వచ్చినా అతని ఉత్తమ గుణం మారదు - అన్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి మాటా మాకు ఓ ఆదరణే! -క్రైస్తవనాడు**



## 'కేప్టన్' కిరణ్‌కుమార్‌రెడ్డితో....

**(మొదటిపేజీ తరువాయి)**

ఏదేమైనా జగన్ వర్గీయులకు కాంగ్రెస్ అధిష్టానం కె.కిరణ్‌కుమార్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా నియమించి చెక్‌పెట్టిందనే సొంత పార్టీలోనూ అత్యధికుల భావన. చూడాలి మరి, రాబోవు రోజులెలా ఉంటాయో!

**అధికారులు దేవుని వలన నియమింపబడి యున్నవన్నది బైబిల్లో దేవుని మాట. దాన్ని బట్టి ముఖ్యమంత్రి కె. కిరణ్‌కుమార్ రెడ్డి, ఏర్పడబోయే మంత్రులు, అధికారులను గూర్చి ప్రార్థించాల్సిన అవసరత క్రైస్తవులుగా మనందరిపై ఉందని గుర్తుచేస్తూ... ప్రార్థిస్తున్నాం. -క్రైస్తవనాడు**

## అవునా? కాదా?

✒ ఉపన్యాసాలు ఇవ్వడంకాదు గాని దానికి తగ్గట్టు జీవించాలి. కొందరు క్వయర్ వారు పాటల సమయంలో తప్ప వాక్యము వినడానికి ఉండదు

✒ మరికొందరు దిక్కులేని వారిని, విధవరాండ్లను, వృద్ధులను, నిరుపేదల పేరుతోను, దేవుని సేవ రూపేణా విదేశీ ధనాన్ని తెచ్చుకొని కొంత శాతము వాటికి ఖర్చుపెట్టి, అధిక శాతము తమ స్వంతానికే వినియోగించుకుంటున్నారు.

✒ ఇంకొందరు తన ఇంటివారిని రక్షించుకోలేరుగాని ఇతరులను రక్షించాలని ప్రయత్నిస్తుంటారు. వీరు సరిగా ఉండరుగాని ఇతరులను సరిగా ఉండమంటారు. ఇతరులకు చెప్పేముందు మీ కుటుంబ రక్షణకై ప్రార్థించండి. మీ ప్రార్థన మీ కుటుంబాన్ని రక్షించలేదా? మరి మీ కుటుంబ రక్షణకై మీకు విశ్వాసము, శ్రద్ధ ఎందుకులేదు? మీ మాట వినరని మీకు అల్ప విశ్వాసమా? అదే నిజమైతే అల్ప విశ్వాసివైన నీవు ఇతరులకు ఎలా చెప్పగలవు?




**డి. సోలోమోన్ రాజు**
**విశాఖ**

## పుస్తక సమీక్ష...

# మనసులోతుల్లోకి దూరి...

**(కవితా సంపుటి) - డా॥ ఎన్. జయకుమార్ రావు**



క్రైస్తవ తెలుగు సాహిత్య బాషలో విప్లవాత్మకమైన మార్పులు తేవాలని, అది ఒక ఉద్యమంగా చేస్తేగాని సాధ్యపడదని ఈ కవితా సంపుటిలో రచయిత "నా నుడికారం" అని వ్రాస్తూ ఆయన లక్ష్యాలు ధ్యేయాలు వివరించారు. ఆ మేరకు ఆయన చేసిన ఒక ప్రయోగమే ఈ పుస్తకం. ఇది క్రైస్తవ బుక్ డిపోలలో మాత్రమే గాక అన్ని పుస్తక విక్రయశాలల్లో లభించేలా చేయాలని ఆయనదీక్ష.

"క్రైస్తవ సాహితీక్షేత్రంలో విరబూసిన ముద్దబంతిపువ్వులు, ముగ్ధమనోహరాలు. ఎదపై సవ్వడి చేసే మువ్వలు, గుండెల్ని చీల్చి వేసే గుళికలు " **- రెవ.డా॥ దాస్‌బాబు**

తన కథానాయకుల "మనసులోతుల్లోకి దూరి" తెలుగు పాఠక ప్రపంచానికి ప్రబోధాత్మకమైన ఆధ్యాత్మిక క్రైస్తవ విశ్వాస పుష్ప పరిమళాలను పంచారు"

**- వేద శ్రీ రెవ. డా. డి.వి. డానియేలు**

"బాషాపరంగా చూస్తే ప్రతి పదంలోనూ, ప్రత్యక్షరంలోనూ తెలుగు వెలుగు జిలుగులు నేత్రపర్వంతో పాటు శ్రోతృపర్వం చేస్తున్నాయి" **- డా. మీగడ రామలింగస్వామి**

*<u>ప్రతులకు</u>*

ద్వారకానగర్
విశాఖ -530016

**ఆల్ఫా బుక్ సెంటర్**
73, ఎన్.టి.ఆర్. కాంప్లెక్స్
గవర్నరుపేట,
విజయవాడ - 520002

గురుద్వార ప్రక్కన
స్టేషన్ రోడ్
సికింద్రాబాద్- 500025

లేదా

**డా. ఎన్. జయకుమార్ రావు**
50-44-4, సీతమ్మధార విశాఖపట్నం -5300013

## బ్రదర్ షేక్ ముక్బుల్ బోధకునిగా

# యేసుప్రేమ సందేశములు



<u>విజయనగరం :</u> స్థానిక సిమ్స్ చర్చిలో యేసుప్రేమాలయం చర్చి తరపున బ్రదర్ షేక్ ముక్బుల్ బోధకునిగా రెండురోజులు కూటములు జరిగాయి. యేసుప్రేమాలయం చర్చి పాస్టర్ అలజంగి రవి అప్పుడప్పుడిలాంటి కార్యక్రమాలు విజయనగరంలో జరుపుతుంటారు. దానికి స్థానిక విశ్వాసుల, నాయకుల, వ్యాపారస్తులే గాక తెలిసిన వారందరి సహాయసహకారాలు తీసుకుంటుంటారు. ఈ కూటములు అనివార్య పరిస్థితుల నెపంతో సిమ్స్ చర్చిలో జరిపారు. ఇవి వేరే చోట జరగాల్సినవి బోధకునిగా విచ్చేసిన బ్రదర్ షేక్ ముక్బుల్ ముస్లిం. ఆయన ఈ మధ్యే అరెస్టైయ్యారు. ముస్లిం మతస్థుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఆయన బోధలున్నాయన్నది బ్రదర్ షేక్ ముక్బుల్ అరెస్టుకు కారణంగా తెలుస్తోంది. అందువల్ల పాస్టర్ చర్చి ఉన్న ప్రాంతంలో ముస్లింలు అధికంగా ఉన్నారని, దానివల్లే ఈ కూటములను సిమ్స్ చర్చిలో జరిపారని పాస్టర్లు విశ్వాసుల్లో కొందరు తెలిపారు. ఏదైతేనేం మొత్తానికి కూటములు జరిగాయి. ఎటువంటి వివాదాలు జరగలేదనే భావించొచ్చు. కూటములు సిమ్స్ చర్చిలో జరుగుటవల్ల ఆ సంఘనాయకుడైన 'సంఘమిత్ర' ఆర్.ఎస్.జాన్ కూడిన వారందరికి భోజన, తదితర సదుపాయాలను ఏర్పాటు చేసారని విశ్వాసులు తెలిపారు. బ్రదర్ షేక్ ముక్బుల్ బైబిల్లోగల అనేక సంగతులను వివరిస్తూ వాక్యపు లోతులు చూపించే ప్రయత్నం చేసారని వాక్యప్రేమికులు చెప్పుకున్నారు. బ్రదర్ షేక్ ముక్బుల్ వాక్యాన్ని వివరిస్తుండగా... ఏర్పాటుచేసిన యేసుప్రేమాలయం చర్చి కాపరి అలజంగి రవి నిద్రపోవుచుండట చూచేవారికి ఒకింత బాధ కల్గించింది.అంతగా నిద్ర వస్తే కూటమిలో గాక ఇంటి దగ్గర పండుకొనుట మేలు. వాక్యం చెబుతున్నప్పుడు నిద్రించుట కడుశోచనీయం... బాధకరం. ఈ విషయం ప్రతి వారు గ్రహించాలి. వాక్యం చెప్పబడేటప్పుడు భయభక్తులతో వినాలి.. గ్రహించాలి. అప్పుడే వాక్యమైన దేవునికి విలువిచ్చి గౌరవించినట్లు. లేకుంటే దేవుని ఉగ్రత తప్పక అట్టి అవిధేయులపై కుమ్మరించబడుతుందన్న లేఖన వండితుల మాటలు నేరవేరగలవు.



ఇన్‌సెట్లో నిద్రిస్తున్న పాస్టర్ అలజంగి రవి






గత సంచికలో 'దేవుని చిత్తం' మనుష్యుల్లో ఎలా నెరవేరుతుందో చూచాం. మనుష్యులు అనుకున్నదే దేవుని చిత్తంగా పరిగణలోనికి తీసుకుంటున్నారన్నది అర్థం చేసుకోగలిగాం. 'దేవుని చిత్తం' గురించి వారికి తెలియక ఇలా ప్రవర్తిస్తున్నారా? 'దేవుని చిత్తం' మర్మంతో కూడుకున్నదా? లేక బహిరంగమా? 'దేవుని చిత్తం' ఎలా తెలుసుకోవాలి అని అనుకుంటే మాత్రం దేవుని గ్రంథమైన బైబిలు దగ్గరకు రాక తప్పదనే చెప్పాలి. ఎందుకంటే 'దేవుని చిత్తమెంటో' తెలిపేది బైబిలు ఒక్కటేనన్నది అతిశయోక్తి కాదు. ఇది నిజం, నిత్య సత్యం. ఒకసారి ఆ సత్యమేంటో చూద్దాం. సత్యమనగా యేసుక్రీస్తు. ఆయనయందు దేవుని చిత్తమెంటో చూద్దాం...

**★ మన తండ్రియైన 'దేవుని చిత్తప్రకారము' క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను అప్పగించుకొనెను.**

యేసు తాను జీవించిన కాలంలో తన చిత్తమే దేవుని చిత్తం అనుకొని బ్రతకలేదని పై లేఖనం అర్థమిస్తుంది. ఆయన దేవుని చిత్తప్రకారం బ్రతికారని, తద్వారా మనుష్యులకు పాప విమోచన కలిగెనని గమనించగలం. **ఆయన దేవుని చిత్తం నెరవేర్చినందుకు యేసుని 'క్రీస్తు'గా లేపి సకల లోకాలకు అధిపతిగా దేవుడు నియమించారు. ఇది యేసుక్రీస్తు పట్ల 'దేవుని చిత్తం.'**

అందరిలోనూ ఇలానే 'దేవుని చిత్తం' ఉంటుందా? అంటే ఉండదనే బైబిలు చెబుతుంది. ఆ కాలంలో ఒక్కొక్కరు ఒక్కో విధంగా దేవుని చిత్తాన్ని నెరవేర్చారు. ఎలా నెరవేర్చినా వాటికి దేవుడే మూలమని బైబిలు సాక్ష్యమిస్తుంది. వారు లోకానికి దేవుని గూర్చి తెలియజేయు క్రమంలోనే వారి జీవితాలను త్యాగం చేసారు.

**★ వారికి 'నీ(దేవుని) నామమును' తెలియజేసితిని, ఇంకను తెలియజేసెదనని చెప్పెను**

పై లేఖనం యేసుక్రీస్తు ఆయన అప్పగింపబడక మునుపు చేసిన ప్రార్థనలో ఓ భాగం. యేసుక్రీస్తు తాను జీవించిన కాలంలో దేవుని నామాన్నే తెలియజేసారని పై లేఖనం అర్థమిస్తుంది. ఆయన ఎన్నో స్వస్థతలు, అద్భుతాలు చేసారు గాని వాటిని ప్రస్తావించలేదు. నీ నామాన్ని చేసితిని అనలేదు, తెలిపితిని అని అన్నారు. అంటే స్వస్థతలకు, అద్భుతాలకు యేసుక్రీస్తు ప్రాముఖ్యతనివ్వలేదని గ్రహించాలి.ఆయన తెలియజేసిన దేవుని మాటలకే ప్రాముఖ్యత నిచ్చారు.

**★ నీవు నాకు అనుగ్రహించిన మాటలు నేను వారికిచ్చియున్నాను.**

చూచారా దేవుని మాటలకే యేసుక్రీస్తు ప్రాముఖ్యతనిచ్చారే గాని ఆయన చేసిన అద్భుతాలకు, స్వస్థతలకు కాదు. ఓసారి ఆలోచించండి. అప్పటి ప్రజలను బలపర్చుటకే అవి చేసారే గాని అవే ప్రాముఖ్యమైనవిగా పరిగణించలేదు. దీనిబట్టి చూస్తే దేవుని చిత్తం అంటే దేవుని నామాన్ని (ఆయన మనకిచ్చిన బైబిల్లోగల దేవుని మాటలను) చెప్పుటయే. చెప్పేది క్రైస్తవులుగా మారినవారికి కాదు సుమా! క్రైస్తవేతరులకు చెప్పాలి. యేసుక్రీస్తు నా కాడి సులువని అన్నారు. మరి దేవుని మాటలను చెప్పాలంటే బైబిల్లో గల దేవుని లేఖనాలను అర్థం చేసుకోవాలి కదా అని అనుకుంటున్నారా? అర్థం చేసుకొనుటకు బైబిల్ మనకు తెలియని భాషలో వ్రాయబడలేదని గుర్తించండి. దేవుడు బైబిలును అందరికి అందుబాటులో వారి వారి భాషల్లో తర్జుమా చేయించారు. దానిలో గల దేవుని మాటలను మనం ధ్యానిస్తూ వాటిలో ఉన్న దేవుని ప్రేమను పొరుగువారికి చెప్పుటే 'దేవుని చిత్తం'. అలా ప్రకటించుటకే దేవుడు మనలను ఏర్పరుచుకున్నారు. దేవుని కోసం ఒక మాట ఎదుటివారికి చెప్పుట కష్టమా? కానేకాదు. **పొరుగువారితో అనేక వ్యర్థమైన మాటలు పలికే బదులు దేవునికోసం ఒక్కమాట వారిలో విత్తండి దేవుడే దానిని ఫలింపజేస్తారు.** ఇకనైనా దేవుని చిత్తాన్ని దేవుని చిత్తంగానే చేయండి. మీ చిత్తాలను దేవుని చిత్తంగా భ్రమించకండి. లోకానికి మీవంతు సేవను దేవునిలో చేయండి.తప్పక ఫలిస్తారు.

★ సత్యము నిమిత్తము ఎత్తి పట్టుటకై నీయందు భయభక్తులుగలవారికి నీవొక ధ్వజము నిచ్చియున్నావు.

ప్రేమ్‌కుమార్
శివలక్ష్మి
పెండ్లిరోజు
(16-11-2010)
శుభాకాంక్షలు



కుమారుడు స్వర్ణరాజ్‌పాల్‌తో...






ఎడిటర్ వై. కనకరాజు, వై. మంగమ్మ, వై.ఎల్. రవిరాజు, వై. ధనరాజు

## 'పబ్లిక్' రోడ్డుకు 'ప్రైవేటు' గేటు?! లవ్-ఎన్-కేర్ చిత్రం



విశాఖపట్నం పి.ఎం. పాలెంలో గల లవ్-ఎన్-కేర్ మినిస్ట్రీస్ చిత్రవిచిత్రాల్లో ఇదొకటి! అవును! రొడ్డు పబ్లిక్ ప్రాపర్టీ.. గేటుమాత్రం లవ్-ఎన్-కేర్ మినిస్ట్రీస్ వారి ప్రైవేటు ప్రాపర్టీది. లోపలికి ఏ వాహనం రాకూడదట. కనీసం టర్నింగ్ తీసుకోడానికి కూడా ఏ వాహనానికీ అనుమతించరట! అటు వంటి రోడ్డుకి కార్పోరేషన్ వారి కరెంటు స్థంభాలు న్నాయి.. వీధిలైట్లూ వెలుగుతాయి! 'పబ్లిక్' రోడ్డుకు 'ప్రైవేటు' గేటు వేయడమే చిత్రమైతే దానికి వీధి దీపాలతో సహా కరెంటు స్థంభాలుండటం విచిత్రం.ఈ చిత్రవిచిత్రాన్ని గురించి చర్చలు ఆ పరిసర ప్రాంతీయుల్లో ఎన్నాళ్లనుంచో నానుతున్నవే! అయినా పట్టించుకొనే నాథులే కరువయ్యారు? ఇకపైనైనా సంబంధిత అధికారులు పట్టించుకుంటారో లేదో చూడాల్సిందే. వివరణకోసం లవ్-ఎన్-కేర్ అధిపతి పాస్టర్ పి. యేసుపాదాన్ని సంప్రదించుటకు వెళ్తే ఆయన అందుబాటులో లేరు. రాబోవు సంచికల్లో సంపూర్తి వివరణ ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం.

## బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు – జవాబులు

-వైకెయార్

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

ఈ శీర్షిక ఇప్పటికే పాఠకులనెంతో బలపరచిందని తెలిసింది. అవును! బైబిలును గూర్చి క్రైస్తవేతరుల్లోనే గాక క్రైస్తవుల్లో కూడా అనేక ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. వాటికి 'క్రైస్తవనాడు' ద్వారా ఇస్తున్న జవాబులు సేవకులను కూడా బలపరుస్తుయనీ తెలుస్తోంది. అయితే మీకో విన్నపం... మీరు తెలుసుకున్న జవాబులను మీకు వీలున్నంత మట్టుకు అందరితోను పంచుకోండి. అందువల్ల మరెందరో ఆయా జవాబులను ఎరిగేందుకు అవకాశముంటుంది. తద్వారా విమర్శనా దృష్టితో బైబిలును గూర్చి అజ్ఞానముగా మాట్లాడువారికి సమాధానం చెప్పుటయేగాక మనలోనూ అనేకులు 'వాక్యం'లో బలపడగలరు. రండి! 'క్రైస్తవనాడు'కు మీవంతు సహకారం మీరందించండి. మీ సహకారం కూడా మన అభివృద్ధికి ఓ కారణమని మేమెప్పటికీ మరచువారముకాము. మనమలా కూడి బైబిలు ఔన్నత్యాన్ని 'లోకానికి' చాటుదాం.

**గమనిక :** ఈ మధ్యే 'బైబిలుబాగోతం' అన్న పుస్తకాన్ని ఓ సహోదరుడు తెచ్చి యిచ్చారు. అందు ఆ రచయిత అనేక ప్రశ్నలను లేవనెత్తి విమర్శించారు. వాటికి సమాధానాలు త్వరలో వరుసగా ఇస్తాం. మేము స్పందించి జవాబులిచ్చుటకు ఓ బలమైన కారణముంది. అదేదనగా ఆ పుస్తక రచయితైన కోనా వీరబ్రహ్మం ఆయా బైబిలు కాలేజీలు పేర్లతో సహా తాను చదివిన బైబిలు డిగ్రీలను, సంవత్సరాలను కూడా 'బైబిలు బాగోతం' పుస్తకంలో ప్రచురించారు. ఆ వివరాలతోబాటు ఆయన లేవనెత్తిన ప్రశ్నలు, వాటికి జవాబులు త్వరలో.... వాక్యాసక్తులైన వారికోసం!

చదవండి! బలపడండి!! అనేకులతో చర్చించండి!!! మా కోసం ప్రార్థన చేయండి!!!!

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | దేవుడు ప్రమాదాలను ఎందుకు జరగనిస్తాడు?

"ముంబై సమీపంలో కూలిన విమానం. ప్రయాణీకులలో 90మంది అక్కడికక్కడే మృతి చెందగా, 100 మంది బ్రతికి బయటపడ్డారు". పొద్దున్నే పేపరు చూడగానే ఇలాంటి విషాదకరమైన వార్తలు కనిపించినప్పుడు, మన మనసులో అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. ఇటువంటి దారుణ ప్రమాదాలెందుకు జరుగుతాయి? ఇవి కేవలం యాదృచ్ఛికమా? లేక దైవ నిర్ణయమా?

జలియన్ వాలాబాగ్‌లో ప్రశాంతంగా సమావేశం జరుపుకుంటున్న వారిని, బ్రిటీషు సిపాయిలు చుట్టుముట్టి, ఎవరూ తప్పించుకుపోకుండా, మైదానానికి ఉన్న ఒకే ఒక్క గేటును మూసివేసి, వారిపై కాల్పులు జరిపారు. అధికారంలో ఉన్నవారు ప్రజలపట్ల ఇంత కిరాతకంగా ప్రవర్తించినపుడు "దేవుడు చూస్తూ ఊరుకున్నాడా?" అని మనుష్యులు ఆలోచనలో పడతారు.

శివుడి ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదని మన విశ్వాసం. నడిచేది, నడిపించేది నేనే" అని గీతా ప్రబోధం. దైవ చిత్తానుసారమైతే తప్ప ఎక్కడా ఎప్పుడూ ఏదీ జరగదని క్రిస్టియన్‌ల విశ్వాసం. అలాంటిదే అన్ని మతాల నమ్మకం.

"దేవుడు ప్రమాదాలను ఎందుకు జరగనిస్తాడు?" అనే పుస్తకంలో ఈ ప్రశ్నకు క్రిస్టియన్ భావజాలంలో, అదృశ్యోణం నుండి చెప్పిన జవాబులు ఉన్నాయి. మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం. ఏ పేపర్లో చూశారో పోస్టు కార్డులో వ్రాయండి.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు

పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార, విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

**లోకోక్తి :** వేదనలకు కుంగిపోక, చేతినిండా పని కల్పించుకుంటే ఆనంద సుమం దానంతటదే వికసిస్తుంది. – మాతర్లింక్



**నవంబర్ 9**

- క్రీ.శ.1799లో నెపోలియన్ ఫ్రాన్స్‌అధికారపగ్గాలు చేపట్టాడు.
- క్రీ.శ. 1965 లో 'న్యూయర్క్ బ్లాక్ అవుట్' సంభవించింది. ఆ రోజు సాయంత్రం 5:16 గంటకు అంటారియో, న్యూయార్క్ తదితర ప్రాంతాలలో దాదాపు 13 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అమెరికా చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు.
- క్రీ.శ.1985లో భారతదేశపు న్యాయ సేవాదినం. పేద బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయసహాయం అందించే చట్టం అమలులోకి వచ్చిన రోజిది.

**నవంబర్ 10**

- క్రీ.శ.1698లో ఈస్టిండియా కంపెనీ కోల్‌కతాను కొనుగోలు చేసింది. కోల్‌కతా అప్పటికి ఓ చిన్నపాటి గ్రామం.
- క్రీ.శ. 1798లో బ్రౌణ్య నిఘంటువును, మరుగున పడిన వేమన పద్యాలను మనకందించిన ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ కోల్‌కతాలో జన్మించిన రోజు.

**నవంబర్ 11**

- 1888లో స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ప్రథమ విద్యాశాఖా మంత్రిమౌలానా అబుల్‌కలాం ఆజాద్ జన్మించిన రోజు.
- క్రీ.శ. 1918లో అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యా, ఇటలీ కూటమితో జర్మనీ రాజీ పడటంతో ఆ రోజు ఉదయం 11 గంటలకు మొదటి ప్రపంచ యుద్ధం ముగిసింది.
- క్రీ.శ. 1921లో రెండో ప్రపంచ యుద్ధంలో ఫ్రాన్సును జర్మనీ ఆక్రమించుకున్న రోజు.

**నవంబర్ 24**

- క్రీ.శ. 1859లో ఛార్లెస్ డార్విన్ తన 'ఆరిజిన్ ఆఫ్ స్పీషిస్' ను ప్రచురించాడు.
- 1960లో తొలిసారిగా లక్నో-కాన్పూర్ నగరాల మధ్య ఎస్టీడీ సౌకర్యాన్ని ప్రవేశపెట్టారు.
- క్రీ.శ. 1949లో స్వతంత్ర భారత రాజ్యాంగం ఆమోదించారు.

## గొప్పదేవా! వందనం



సహోదరి వివేకవతి. జో
విజయనగరం

జల బుద్బుదప్రాయంబులు – నాదు ప్రాణంబులు – నన్నుగాంచి
జీవప్రధాతవై – నిత్య జీవ రాజ్యంబునందు జేర్చి
చిరజీవము నొసగితివీవు – గొప్ప దేవా! వందనం

కలుషాంబుదిలోపడి – మలిన ప్రవాహమున చిక్కుకున్న – నన్ను గాంచి
కరుణారస వాత్సల్యములతో నున్న జేర్చావునీదరి
నిర్మలత్వమొసగితివీవు – గొప్ప దేవా! వందనం

దుష్కామ క్రియలంజేసి – దురితం బులనే మూటగట్టితి
దుష్టత్వముగాంచలేని – నీదు నయనంబులు – నన్నుగాంచి
కలుషంబులనోకడిగి – హిమం ఓలె జేసితివీవు – గొప్పదేవా ! వందనం

ఆపాదమస్తకం – అవినీతి దాయకం – అంధకారబంధురంబాయెనామది
ఆజన్మపాపరహింతుండవైన నీవు – నన్నుగాంచి – రక్షించి బ్రోచి
ఆనాక లోకమున జేర్చావు నన్ను – గొప్పదేవా! వందనం

సకల దుర్నీతి పరుండనై – సత్యసువార్తచాటలేని – సారహీనుడైన నన్నుగాంచి
సకల సంపూజ్యుడవై – సత్యమార్గమున నన్ను నిలిపి – నీదు ఆత్మనొసగి
నీదు సత్కీర్తిచాట – నాదు కాళ్లను లేడికాళ్లగ జేసితివీవు – గొప్పదేవా ! వందనం

Rokkam Raju
SHARON SERVICES
REPUTED CHRISTIAN DESIGNERS & PRINTERS
HYDERABAD
CALL : 9247859435, 9705211609

## చెప్పుట మా వంతు! వినుట, వినకపోవుట మీ వంతు!!


# గారడీసీమోన్లు.... ప్రార్ధిస్తారట!

అనేకుల అక్కరలు మేం తీరుస్తామంటూ తెగ ప్రచారాలు చేస్తుంటారు. రకరకాల మాయమాటలకు పెట్టింది పేరు. మంత్రతంత్ర గారడీ విద్యలను ప్రదర్శించునట్లున్న ప్రదర్శనల్లో సిద్ధహస్తులు. అమాయకులను బురిడీ కొట్టిస్తూ తమ పబ్బం గడుపుకొంటూ తద్వారా విలాసవంత జీవితాలు గడుపుటలో మాత్రం ముందుంటారు. క్రైస్తవ ముసుగులో ఇట్లాంటి బోధకుల న్వించుకుంటున్న వారెక్కువై పోతున్నారు. విశ్వాసులూ జర జాగ్రత్త! ఇట్లాంటోళ్లు బైబిల్లో 'గారడీ సీమోన్ల' కోవకే చెందుతారు. ఎవరైనా చిన్న చిన్న అక్కరతలు వీళ్లకి చెప్పినా సహకరించక... ప్రార్ధిస్తామంటారు. అట్టి 'గారడీ సీమోన్లు' క్రీస్తులో దౌర్భాగ్యులే సుమా! అట్టి గారడీ సీమోన్లు ఇప్పటికైనా మారాలి! ఇవి లేఖనాలు చెబుతున్న నిజాలు! దైవోగ్రత మీపై రాకమునుపే మారాలన్నదే బైబిల్లో పట్టున్న అనేకుల కోరిక. ఆ కోరికను మన్నిస్తారో లేక దైవోగ్రతకు పాత్రులై నశిస్తారో అట్టి 'గారడీ సీమోన్లే' నిర్ణయించుకోవాలి.




# తెలుసుకుందాం!

## ★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



✻ శుక్రగ్రహం తప్ప సౌర వ్యవస్థలోని అన్ని గ్రహాలు గడియారానికి వ్యతిరేక దిశలో తిరుగుతాయి.



✻ మామూలుగా మాట్లాడినప్పటి కన్నా గుసగుస లాడినప్పుడు గొంతు కండరాల మీద ఎక్కువ ఒత్తిడి కలుగుతుంది.



✻ తిమింగలాన్ని వేటాడగల ఏకైక జీవి 'ఓర్కా'

✻ ఎరుపు రంగును తదేకంగా చూడటం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది.

✻ నీటి బరువులో 98 శాతం ఆక్సిజన్‌దే.




హిట్లర్ శాకాహారి.

✻ అమెరికా మహిళల్లో సగానికి పైగా (51శాతం) ఒంటరిగా జీవిస్తున్నారు.

✻ గర్భస్థ శిశువుకు 18 వారాల వయస్సులో వేలిముద్రలు ఏర్పడతాయి.


✻ లెనిన్ మెదడుకు సంబంధించిన వ్యాధితో మరణించాడు. చనిపోయేనాటికి ఆయన మెదడు మామూలు పరిమాణంలో నాలుగోవంతు మాత్రమే ఉంది.

✻ ప్రపంచం మొత్తం మీదా 33 వేలకు పైగా రేడియోస్టేషన్లు ఉన్నాయి.



✻ మనిషి పాదాలను తట్టిలేపే అలారాన్ని తయారుచేశాడట లియొనార్డో డావిన్సీ.

## పాస్టర్ కె. సుందర్‌రాజు (కాళహస్తి) రచించిన 'నేటికీ స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం' పుస్తకంలో... ఆచార్య ఆరార్కే మూర్తి (హైద్రాబాద్) 'ఉపోద్ఘాతము'



ఆచార్య ఆరార్కే మూర్తి

ఆర్.ఆర్.కె. మూర్తి గారు ఆల్ క్రిస్టియన్ రైట్సు, స్టేట్‌బాడిలో వున్న నాయకుల ప్రతిష్ఠాభిషేకం జరిగిన దినాన్న ఇచ్చిన సందేశము. జూలై 2, 2009న గోకుల్ ప్లాట్సులో బెరాకా మందిరం, కూకట్‌పల్లి, హైదరాబాదులో ఆర్.ఆర్.కె. మూర్తి అయ్యగారి ప్రసంగము ఇలా ప్రారంభమైనది. దైవజనులారా! ప్రార్థనాసమయం, ప్రార్థించుకుందుము. కృపగల దేవా ఈ సేవకుల ఐక్య సదస్సును దీవెనలతో నింపండి. ప్రభూ, ఆల్‌క్రిస్టియన్ రైట్సు నాయకులను యేసు రక్తముతో శుద్ధీకరించండి. మీ కుమారుని దివ్య నామమును బలపరచండి. ఈ నాయకత్వమును మా దేశమునకు మాదిరిగాను, మహిమకరముగానూ అమర్చమని, పరిశుద్ధాత్మ నడిపింపును దయచేయమని, మీరే ఆకర్షించి సహాయము చేయమని క్రీస్తు శుభానామమున ప్రార్ధన చేసి వేడుచున్నాము తండ్రీ – ఆమెన్, ఆమెన్. దైవజనులారా! మీకందరికీ క్రీస్తు నామమున శుభములు. ఈ కడవరి కాలములో నేనిప్పుడు అనారోగ్యముగా వుండి ఈ దైవ కార్యమునకు రాలేను అనుకుంటిని. నా శరీరము ఏ మాత్రము సహకరించలేదు. ప్రభువు సహాయము వలన బలవంతముగా రాగలిగితిని. బలవంతముగా చేసిన కార్యాలే బలమైన కార్యాలుగా ప్రభువు వారు చేస్తారు. కనుక ధైర్యముతో ముందుకు సాగుదాము. నాయకులారా గమనించండి. అనేక సంవత్సరాల తరువాత గవర్నమెంటు కళ్ళు తెరిపించడానికి ఈ ఆధ్యాత్మికమైన విప్లవ నాయకులను దేవుడివ్వడం నాకెంతో సంతోషాన్ని కలిగించింది. మన దళితులు కొంతకాలంగా ఎంత నష్టపోయారో మీకందరికి తెలుసును. మనము దళితులము అని, దరిద్రులముగా వుండమని ప్రభువు వారు చెప్పలేదు. మన కొరకు ఆయన దరిద్రుడయ్యాడు. సాతాను హేరోదులాగా మనల్ని హతమార్చాలని చూసింది. కానీ దాని వల్ల కాలేదు. యోహాను లాంటి నాయకులు లేవాలిప్పుడు. అలాగ చేయమని నాయకులు వారి ప్రార్ధనలో వాడిని హెచ్చించి వాడికి భయపడుతూ ప్రార్ధనలు చేస్తారు. ప్రభువా సాతాను గర్జించు సింహము వలె వస్తున్నాడు. మమ్ములను కాపాడు అంటారు. వాడి దవడ పళ్ళు ఊడిపోయి వాడు అల్లాడుతుంటే పాత ప్రార్ధనలే చేస్తారు ఈ నాయకులు. కల్వరి సిలువలో కాలితో తన్నడముతో వాడి కళ్ళు చెదిరాయి. పళ్ళు వూడాయి. ఇంకా ఎక్కడ గర్జిస్తాడు వాడు. మీరు మారాలి. బేతెస్థా గృహముగా మీరు కనిపించాలి. అనేకులను ఆదరించే నాయకులు రావాలి. మరియ మార్తాల ఐక్యత కీర్తన పాడాలి. ప్రభుత్వాలు మన దగ్గరకు దిగి రావాలి. మన శైలి విప్లవాత్మకంగా కనిపించాలి. నాయకుడు అనే వ్యక్తి గొప్ప శక్తిగా మారాలి. కానీ నేడు నాయకత్వము అలాగు కనిపించడం లేదు. నాయకుడు నాయకుణ్ణి పాడవ్వాలని కోరుతున్న రోజులివి. ఒక నాయకుడు అనేకులైన నాయకులను తయారు చేయలేక పోతున్నాడు. మీకు మర్రిచెట్టు తెలుసా! అది చాలా గొప్ప వృక్షమే గాని ఆ చెట్టు క్రింద మరో చెట్టు బ్రతకదు. కారణం దాని నీడ విషం. అందుకే ఏ చెట్టు దాని క్రింద కనిపించదు. అరటి చెట్టును గమనించినారు గదా! అరటి, కాపు కాకమునుపే సమపాళ్ళతో ఆ పిలకలకు ఆహారం అందిస్తుంది. ఈ రెండు చెట్ల లక్షణాలను పరిశీలిస్తే మీరు మర్రివంటి వారా! అరటి వంటివారా! మర్రికి ఎంత వెర్రి తనమో! నేనే అనుకునే సేవకులూ అంతే. అరటి లాగా వుండి అనేకులను తయారుచేసి ఆశీర్వాదములు అధికంగా పొందండి. నాయకులారా! అణచివేసే మర్రి కింద వుండకండి. దైవజనురా! ఒనేసీము కొంతకాలము అణిచి వేయబడి ఆ తరువాత అందరికీ ప్రయోజకుడైనాడు. అతడు మునుపటి లాగా లేడు. ఇప్పుడు అందరికీ ప్రయోజకుడైనాడు. నేడు చెప్తున్నా అతడిని చేర్చుకో. అతడిని నేను బంధకములో కన్నాను. ప్రస్తుతము నేను జైలులో వున్నాను. నేను వచ్చినప్పుడు అతనికి నీవు ఎంత ఖర్చు పెట్టినా ఆ అప్పు నేను వచ్చి నీకిస్తాను, తీరుస్తాను. అతడిని చేర్చుకోమని గొప్ప ఉత్తరము రాశాడు ఫిలోమోనుకు పౌలు. మీది అలాంటి నాయకత్వముగా వుండాలి. ఇప్పుడు మీరు దేవుని కొరకు ప్రతిష్ఠించబడాలి. గొప్ప తీర్మానము చేసుకోండి. నా దేశము కొరకు పాటు పడతాను. ప్రభువా! నిస్వార్థముగాను నిష్పక్షపాతంగాను ఈ ఆల్ క్రిస్టియన్ రైట్సు కొరకు పౌలు లాంటి నాయకత్వమును కలిగి ముందుకు సాగుతామని మీ అంతరంగాలలో ప్రమాణము చేయండి. ప్రభువు ఈ దేశమును మీ నాయకత్వమును ఆశీర్వదిస్తాడు. తన సేవకునికి దేవుడు గొప్ప దర్శనము నిచ్చాడు. కలసి కట్టుగా పనిచేయుటకు పూనుకొనండి. ఈ పరిచర్య ఈ అభిషేకము ద్వారా మీకు దీవెనకరంగా ప్రభువారు చేస్తారు. విశ్వసించిన మీరు ధన్యులు. ప్రభువు మిమ్ములను దీవించు గాక ఆమెన్.



'నేటికీ స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం' పుస్తక రచయిత పాస్టర్ కె. సుందర్ రాజు



### క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్: 9346960601, 9490266640, 9292006116

# CBCNC కృష్ణా జిల్లా ఉయ్యూరు ఎల్డర్స్ పీస్ మీటింగ్ లో

# కష్టపడి నాయకుడైన వాడు పడిపోడు.. : ఆర్.ఎస్. జాన్



__ఉయ్యూరు కృష్ణాజిల్లా :__ కృష్ణాజిల్లా ఉయ్యూరులో స్థానిక బాప్టిస్ట్ చర్చి, స్కూలు ప్రాంగణంలో సిబిసిఎన్‌సి ఐక్య సభ జరిగింది. ఈ సభను 'సిబిసియన్‌సి ఎల్డర్స్ పీస్ మీటింగ్' పేరున జరిపారు. విజయనగర సిమ్స్ ప్లాటినం చర్చి నాయకుడు 'సంఘమిత్ర' ఆర్.ఎస్.జాన్ కన్వీనర్‌గా గత కొన్నాళ్ళుగా సిబిసియన్‌సి నాయకులందరూ ఏకమయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. కన్వీనర్‌గా 'సంఘమిత్ర' ఆర్‌యస్.జాన్ అందర్ని కలుపుకుపోవుటలో కృతకృత్యులౌతున్నట్లే జరుగుతున్న మీటింగులను పరికిస్తే అవగాహనౌతుంది. ఎన్నో శక్తులు ఈ పీస్ మీటింగులను భంగపర్చేందుకు తమవంతు ప్రయత్నాలు తాము చేస్తున్నాయనీ తెలుస్తోంది. ఈ మీటింగులో ముఖ్యులైన వారిలో కొందరు తమ అభిప్రాయాలను చెప్తూ తమకున్న సందేహాలనూ వెలిబుచ్చారు. వాటన్నిటికి 'సంఘమిత్ర' ఆర్.ఎస్.జాన్ ఓపికతో వివరణాత్మకంగా జవాబిచ్చారు. అందుకుగల ఆధారాలను, ఇంతవరకు జరిగిన వ్యాజ్యాలను గురించి కూడా వివరించారు. దీనివల్ల సిబిసియన్‌సి ఆస్తులను గురించి 'సంఘమిత్ర' ఆర్.యస్.జాన్‌కు అపార అనుభవజ్ఞానాలున్నాయన్నది నాడు సుస్పష్టమైందనే అధికులు భావించారు. కొందరు వక్తలు పీస్ మీటింగ్‌లు జరుపుటవల్ల మీకేం లాభమని సంఘమిత్ర ఆర్.ఎస్. జాన్‌ను ప్రశ్నించారు. అలాగే దీనివల్ల మీరు నాయకులై మరో కన్వెన్షన్ పెట్టాలనుకుంటున్నారా? లేక మరేదైనా లోపాయికారీగా లబ్దిపొందాలనుకుంటున్నారా? అని కూడా ప్రశ్నించారు. దానిపై 'సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్ వివరణ ఇస్తూ... మీరనుకుంటున్నట్లు నేనో నాయకుడనైపోవాలనో లేక మీరన్నట్లు మరో కన్వెన్షన్ పెట్టి ఆస్తులమ్ముకోవాలనో భావించట్లేదన్నారు. అట్టి ఉద్దేశ్యాలు తనకే కోశానా లేవని కుండబద్దలు కొట్టారు. తదనంతరం మాట్లాడుతూ.... నా చిన్నప్పుడు 'మహాసభ'ను గురించి విన్నాను గాని ఇంతవయస్సొచ్చినా చూడలేదన్నారు. నాలాగే మరెందరో మన వారు ఈ విషయంలో బాధగానే ఉన్నారని గుర్తుచేసారు. అలాగే సిబిసిఎన్‌సి అంటే ఏంటో... దాని గొప్పదనమేంటో మన తరంలోనే ఎందరో ఎరుగరు అంటూ మన పిల్లలకైతే అసలేం తెలియదని విచారం వ్యక్తపర్చారు. మన తరమే కాదుగాని మన తదనంతర తరాల వారూ సిబిసియన్‌సి ఔనత్యాన్ని ఎరగాలన్నారు. అలా వారు ఎరగాలంటే మనమంతా ఐక్యంగా ఉండాలన్నది ఎంతైనా అవసరమని హితవు పలికారు. అపుడే 'మహాసభ' జరుగుతుందన్నారు. తద్వారా మన బిడ్డలు ఆశీర్వదించబడతారని ఉద్ఘాటించారు. ఆస్తులు అన్యాక్రాంతమవకుండా కాపాడబడతాయనీ నొక్కివక్కాణించారు. అపుడే మనకు మన సంఘాలకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. అందువల్లే నేను విజయనగరం జిల్లాలో రాబోయే జనవరిలో 'మహాసభ'ను ఏర్పాటు చేస్తున్నానన్నారు. అందరూ సహకరించి రావాలన్నారు. ప్రతి వారికి తగు విధంగా వసతి సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. అందుకు తానేమీ ఆశించట్లేదన్నారు. తానెట్టి పదవీ కాంక్షించుటలేదన్నారు. రాబోవు తరాలు పొందే ప్రతి విధమైన దీవెనకు మన ఐక్యతే కారణమవాలన్నారు. ఇక నాయకత్వాన్ని గురించి చెప్తూ... 'కష్టపడి నాయకుడైన వాడు ఎన్నటికి పడిపోడని' ఆయాచితంగా రాత్రికి రాత్రే నాయకుడైన ప్రతివాడు పడిపోక తప్పదన్నారు. ఇప్పటికే ఎందరో అట్టి నాయకులు కనుమరుగైయ్యారనీ గుర్తుచేసారు. సభలో పాల్గొన్న వారందరి సందేహాలు తీర్చుటలో సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్ కన్పరిచిన విజ్ఞత నాడు పాల్గొన్న వారెందరికో స్పష్టంగా కన్పించింది. ఆయన కోరికలో రాబోవు తరాలయెడల ఎంతో ప్రేమ, నిర్మాణాత్మకశైలి కన్పడిందని సభికులు అభినందించారు. పాల్గొన్న ఎందరో 'సంఘమిత్ర' ఆర్.ఎస్. జాన్‌కు, వారి టీమ్‌కు, వారు ఏర్పరుస్తున్న పీస్ మీటింగులకు తమవంతు సహకారం తామందిస్తామన్నారు. భావి తరాలకు సంబంధించిన ఆలోచనలే గాక 'మహాసభ' విలువ పట్ల సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్ కున్న అవ్యాజమైన ప్రేమకు సభికులు పులకించారు. ఈ సభలో పాల్గొన్న వారిలో ప్రముఖులైన వారిలో ఆకుమర్తి శామ్యూల్ (కాకినాడ), ఏడిద బెన్నిబాబు (విశాఖ-1), సత్యానంద్ (విశాఖ బి.హెచ్.పి.వి.), రజాకరరావు (కృష్ణా), బీర డేవిడ్ (అనకాపల్లి), ఆర్. వరం (గర్భాం, విజయనగరం) జె.డి. ఆశీర్వాదం (శ్రీకాకుళం) మరియు స్థానిక నాయకులెందరో పాల్గొన్నారు. సిబిసిఎన్‌సి ఐక్యత కోసం సంఘనాయకులందరూ ఏకమై ఆస్తులను కాపాడి భావితరాలకై సక్రమంగా వినియోగించే రోజుకై సంఘాలవారెందరో ఎదురు చూస్తున్నారు. చివరగా విజయనగర సిమ్స్ చర్చి కోశాధికారి ఎం. ఎ. నాయుడు మాట్లాడుతు పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉయ్యూరులో పీస్ మీటింగ్‌కు అత్యధిక నాయకులు హాజరై బలపర్చుటను బట్టి సంతోషాన్ని వ్యక్తపరచారు. జనవరిలో విజయనగరంలో జరిగే 'మహాసభ' మనందర్నీ మరింతగా ముందుకు తీసుకెళ్తుందనే తాను భావిస్తున్నానన్నారు. రారనుకున్న నాయకులు కొందరు వచ్చారు.. మరికొందరు ఫోన్‌లో సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్‌తో సంప్రదించారు. ఏదైతేనేం మొత్తానికి సిబిసియన్‌సి ఎల్డర్స్ పీస్ మీటింగ్ ఉయ్యూరులో ఊహించనంత ఘనంగా జరిగిందనే నాడెందరో భావించారు. రాబోవు రోజులే సిబిసియన్‌సి 'మహాసభ'ను, నాయుకుల్లో గల ఐక్యతను కనబర్చగలవని అభిప్రాయపడ్డారు. ఇంకనూ రాసేందుకు అనేక సంగతులున్నాయి.... తగు సమయమందు వివరిస్తాం!













CBCNC సిబిసిఎన్‌సి ఐక్య JANUARY 2011

మహాసభలు

ప్రార్థించండి! విజయనగరం పాల్గొనండి!!

స్థలం
ఎస్.ఎమ్.బి. చర్చ్
ఎస్.బి.ఐ. ప్రక్కన



కన్వీనర్
'సంఘమిత్ర'
ఆర్.ఎస్. జాన్

తేదీలు
14,15,16
జనవరి 2011

__లోకోక్తి :__ నీకు బానిసగా ఉండటం ఇష్టం లేనప్పుడు యజమానిగా ఉండటాని క్కూడా ఇష్టపడకూడదు

– *అబ్రహాం లింకన్*






*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*